# <u>పత్రికా ప్రకటన</u>

తేది.11.12.2017.

## <u>స్కూటర్ డిక్కీ దొంగతనాలకు పాల్పడే నిందితుడి అరెస్ట్</u>

### *రూ.64 వేల నగదు మరియు రెండు స్కూటర్ బ్యాటరీలు స్వాధీనం*

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసులు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.11.12.2017న భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి కుమ్మరిపాలెం సెంటర్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో విజయవాడ నగరంలో వివిధ ప్రదేశాల్లో పార్కింగ్ చేసిన మోటారు సైకిళ్ళ డిక్కీ దొంగతనాలతో పాటు స్కూటర్ బ్యాటరీలు దొంగిలించిన కొమ్ము అశోక్ అలియాస్ బాషాగా వెల్లడి కావడంతో ఇతన్ని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి **<u>రూ.64 వేల నగదు మరియు రెండు స్కూటర్ బ్యాటరీలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

నిజామాబాద్‌కు చెందిన **<u>కొమ్ము అశోక్ (58) అలియాస్ బాషా</u>** కొద్ది సంవత్సరాల క్రితం విజయవాడ వచ్చి విద్యాధరపురంలో స్థిరపడ్డాడు. స్థానికంగా ఎలక్ట్రికల్ పనులు చేసే అశోక్ వచ్చే ఆదాయం తన జల్సాలకు చాలకపోవడంతో దొంగతనాలు చేసి సులబంగా డబ్బు సంపాదించాలనుకుని స్కూటర్ డిక్కీ దొంగతనాలతో పాటు స్కూటర్ బ్యాటరీలు దొంగతనం చేశాడు. నిందితుడు పార్కింగ్ చేసిన స్కూటర్‌ల వద్దకు వెళ్ళి, సమీపంలో బండి యజమానులు లేరని నిర్ధారించుకున్న అనంతరం స్కూటర్ డిక్కీలను బలంగా ఊడదీసి, అందులో ఉన్న నగదు మరియు సెలఫోన్‌లను దొంగిలిస్తాడు. అలాగే అజిత్ సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇంటిముందు పార్కింగ్ చేసిన స్కూటర్ నుండి రెండు బ్యాటరీలను దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో **<u>అశోక్ 2016 సం॥ నుండి నేరాలు చేయడం మొదలుపెట్టిన అశోక్ 2017 నవంబర్ నెల వరకు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ స్టేషన్ పరిధిలో-2, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, అజిత్ సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మరియు ఉయ్యూరు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం 8 నేరాలు చేశాడు.</u>**

ఈ మధ్య కాలంలో విజయవాడ నగరంలో జరుగుతున్న వివిధ నేరాలను కట్టడి చేసి, నేరస్తులను పట్టుకునేందుకు సిసిఎస్ పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ది.11.12.2017న భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి, కుమ్మరిపాలెం సెంటర్ వద్ద సిసిఎస్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి, **<u>రూ.64 వేల నగదు మరియు రెండు స్కూటర్ బ్యాటరీలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

--xx--